

# దళిత సాధికారత

DBRC News Letter
DALIT BAHUJAN RESOURCE CENTRE
April - September - 2019 | For private circulation only | Volume - 1 | Issue - 5



## ఆంధ్రప్రదేశ్
# పంట సాగుదారుల చట్టం-2019

**తమకున్న వ్యవసాయ భూమిని ఇతరులకు సాగుకు ఇచ్చిన భూ యజమానులు ఉన్నారు అదే విధంగా ఇతరుల భూమిని తీసుకొని సాగుచేస్తున్న సాగుదారులైన కౌలు రైతులూ ఉన్నారు. ఈ ఇరువురి ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నది. ఇందుకోసం, రాష్ట్ర ప్రభుత్వం భూ యజమానుల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా, వారి హక్కుల రక్షణకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తూ, సాగుచేసే రైతులకు పంట రుణం పొందడానికి వీలుగా సాగుదారు కార్డు ఇచ్చేందుకు కొత్త చట్టం తెచ్చింది. సాగుదారులకు ఇది ఒక ముఖ్యమైన భరోసాగా నిలుస్తుంది.**

## పంట సాగుదారు కార్డు - ముఖ్య విషయాలు

- 'పంట సాదుదారు కార్డే' భూ యజమానికీ, సాగు చేస్తున్న రైతుకీ మధ్య ఒప్పందాన్ని సూచిస్తుంది. దీనిపై భూ యజమాని (లేదా వారి ప్రతినిధి), సాగుదారు, గ్రామ పరిపాలనాధికారి (వి.ఆర్. / ఆథరైజ్డ్ ఆఫీసరు) ముగ్గురి సంతకం ఉండాలి. ప్రత్యేకంగా మరే పత్రాన్ని భూ యజమాని రాసి ఇవ్వనవసరం లేదు.
- పంట సాగుదారు కార్డు కాల పరిమితి కేవలం 11 నెలలు మాత్రమే. 11 నెలల తర్వాత సాగుదారు మళ్ళీ కొత్త కార్డు పొందవలసి ఉంటుంది.
- సాగుదారు కార్డు పొందిన వారికి ఆ భూమిపై ఎటువంటి హక్కులు రావు. కేవలం పంట రుణాలు, పంట భీమా, సబ్సిడీలు వంటి ప్రభుత్వ మద్దతు పొందడానికి మాత్రమే ఈ కార్డు పనికొస్తుంది.
- ఈ కార్డుపై సాగుదారు బ్యాంకు నుంచి పంట ఋణం తీసుకున్నచో దానిని తిరిగి కట్టే బాధ్యత పూర్తిగా సాగుదారు మీదే ఉంటుంది. ఏ కారణం వల్లనైనా కట్టలేకపోయినా భూ యజమానిపై కానీ, ఆ భూమిపై కాని ఎటువంటి భారమూ భవిష్యత్తులో ఉండదు.
- ఈ కార్డుపై భూ యజమానుల సంతకాలు పొందడంలో, ఇతర విషయాలలో గ్రామ వాలంటీర్లు, గ్రామ సచివాలయం సహాయం చేస్తుంది.

### హక్కుల రక్షణకు తీసుకుంటున్న చర్యలు

భూ యజమానులకు పూర్తిస్థాయిలో నమ్మకం కలగడానికి, ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి, వారి ఆందోళనలకు కారణం అవుతున్న 'ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ (రక్షణ) చట్టం-1956ను రద్దు చేసింది. కనుక భూ యజమానులు సాగుదారు కార్డుపై సంతకం పెట్టడానికి ఆందోళన చెందనవసరం లేదు.

కార్డుపై సంతకం చేయడం తప్ప మరే పత్రాన్ని భూ యజమాని రాసి ఇవ్వనవసరం లేదు. 'పంట సాగుదారు కార్డు' కాల పరిమితి కేవలం 11 నెలలు మాత్రమే.

'సాగుదారు కార్డు' ద్వారా సాగుదారు పంట రుణం తీసుకొని, ఏ కారణం వల్లనైనా కట్టలేకపోతే ఆ బాధ్యత భూ యజమానిపై ఉండదు. రుణం ఇచ్చిన బ్యాంకు వారు భూమిపైకి రాకుండా చట్టంలోనే తగిన ఏర్పాటు ప్రభుత్వం చేసింది.

### హక్కుల రక్షణకు తీసుకుంటున్న చర్యలు

భూ యజమానులకు పూర్తిస్థాయిలో నమ్మకం కలగడానికి, ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి, వారి ఆందోళనలకు కారణం అవుతున్న 'ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ (రక్షణ) చట్టం-1956ను రద్దు చేసింది. కనుక భూ యజమానులు సాగుదారు కార్డుపై సంతకం పెట్టడానికి ఆందోళన చెందనవసరం లేదు.

కార్డుపై సంతకం చేయడం తప్ప మరే పత్రాన్ని భూ యజమాని రాసి ఇవ్వనవసరం లేదు. 'పంట సాగుదారు కార్డు' కాల పరిమితి కేవలం 11 నెలలు మాత్రమే.

'సాగుదారు కార్డు' ద్వారా సాగుదారు పంట రుణం తీసుకొని, ఏ కారణం వల్లనైనా కట్టలేకపోతే ఆ బాధ్యత భూ యజమానిపై ఉండదు. రుణం ఇచ్చిన బ్యాంకు వారు భూమిపైకి రాకుండా చట్టంలోనే తగిన ఏర్పాటు ప్రభుత్వం చేసింది.

'సాగుదారు కార్డు' పంట రుణం, ఇతర సబ్సిడీ పథకాలు పొందడానికి తప్ప అది భూమిపై ఎలాంటి హక్కుల నిర్ధారణకు సాక్షి పత్రం కాదు. ప్రభుత్వం ఈ విషయంపై చట్టంలోనే స్పష్టంగా హామీ ఇచ్చింది.

పంట రుణాలు తప్ప ఇతర వ్యవసాయ అభివృద్ధి రుణాలను తమ భూమిపై భూ యజమానులు పొందవచ్చు.

సాగు రైతుకు ఒప్పందం ఇచ్చిన 11 నెలల సమయం గడవక ముందే భూ యజమాని తమ భూమిని ఎవరికైనా అమ్ముకోవటానికి ఆటంకంల లేదు. ఆ పంట కాలంలో పంటపై మాత్రం సాగుదారుకి హక్కు ఉంటుంది.

సాగు భూమికి నష్టం కలిగించే చర్యలు సాగుదారు తీసుకోకూడదు. అలాచేస్తే ఒప్పందాన్ని రద్దు చేయడానికి ఈ చట్టం అవకాశం కల్పించింది.

కనుక ఎలాంటి సంకోచం లేకుండా మీ సాగుదారుకు 'సాగుదారు కార్డు' పొందడానికి మీ వంతు సహకారం అందించండి. సాగు చేస్తున్న కౌలు రైతులు తీవ్ర ఇక్కట్లలో ఉన్నారు. వారు వాటి నుండి బయటపడటానికి మీ పూర్తి సహకారం అవసరం.

### సాగు (కౌలు)దారులకు సూచనలు

వ్యవసాయంలో కష్టనష్టాలు భరిస్తూ అందరికీ అన్నం పెడుతున్న సాగురైతుకు (కౌలు రైతుకు) చేయూతనివ్వాలని ఈ ప్రభుత్వం సంకల్పంతో ఉంది. సాగురైతుకు 'సాగుదారు కార్డు' ఇచ్చేందుకు ప్రభుత్వం కొత్త చట్టం తీసుకువచ్చింది. 'సాగుదారు కార్డు' పై బ్యాంకులు పంట రుణం ఇస్తాయి.

'సాగుదారు కార్డు' పొందిన సాగు రైతులు ఈ క్రింది అంశాల ను గుర్తుపెట్టుకోవాలి. 11 నెలల సాగు ఒప్పందం ద్వారా భూమిని సాగుకు తీసుకున్నవారు ఇతరులకు అదే భూమిని సాగుకు ఇవ్వకూడదు. భూ స్వభావాన్ని దెబ్బతీసే పనులు చేయకూడదు.

ఒకసారి 'సాగుదారు కార్డు' పొందితే 11 నెలల వరకు మీ సాగు అనుభవానికి ఎలాంటి ఆటంకం వుండదు. భూ యజమానితో ముందుగా మాట్లాడుకున్న విధంగా వారికి చేయవలసిన చెల్లింపులు సకాలంలో చేసుకొనే బాధ్యత సాగుదారునిదే.

దేవాదాయ భూములను సాగుచేస్తున్న వారు కూడా కార్డు పొందవచ్చును.

### సాగుదారు కార్డు పొందడం ఎలా?

మీ బాగోగులు చూసే గ్రామ వాలంటీర్‌కు మీరు భూమిని సాగుకు తీసుకున్న విషయం ముందుగా తెలియజేయండి. 'సాగుదారు కార్డు' పొందడంలో వారి సహకారం తీసుకోండి.

గ్రామ వాలంటీర్‌ను / పంచాయితీ సచివాలయంలోని గ్రామ పరిపాలన అధికారిని సంప్రదించి 'సాగుదారు కార్డు' దరఖాస్తు పొందవచ్చు.

దరఖాస్తు ప్రక్రియ చాలా సులభం – కార్డుపై యజమాని (లేదా ప్రతినిధి), సాగుదారు, వి.ఆర్.వో. సంతకాలు చేస్తే సరిపోతుంది. ఈ కార్డు కాపీ ఇద్దరి దగ్గర ఉంటుంది.

మీరు పంట సంవత్సర కాలంలో (ఖరీఫ్, రబీ) ఎప్పుడైనా ఈ కార్డు పొందవచ్చు.

దరఖాస్తు చేసుకున్న మూడు రోజులలో సాగుదారు కార్డు లబి స్తుంది. కార్డు పొందడంలో ఇబ్బంది కలిగినే ఎం.ఆర్.ఒ. ఆఫీస్ దృష్టికి తీసుకొని వెళ్ళవచ్చు.

### గ్రామ వాలంటీర్ ఏమి చేయాలి?

భూ, యజమానిని మరియు సాగుదారులను సమన్వయం చేస్తూ సాగుదారు కార్డు జారీ కావడానికి సహకరించాలి.

భూ యజమాని అందుబాటులో లేకపోతే వారిని వీడియో కాల్ / వాట్స్అప్ కాల్, ఇతర మాధ్యమాల ద్వారా భూ యజమాని అంగీకారం తీసుకొని సాగుదారులకు కార్డు ఇప్పించాలి. ■

సేకరణ మరియు కూర్పు: **అల్లడి దేవకుమార్**
డి.టిపి. & డిజైనింగ్: **ఎరుకలపూడి శశిధర్**

# నైపుణ్యాభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోండి

**అల్లడి దేవకుమార్**

**వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్న దళిత మహిళలు చేతివృత్తుల్లో నైపుణ్యాలను సాధించి తమ ఆదాయాన్ని పెంచుకోవాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ అన్నారు.**

ముప్పాళ్ళ మండల పరిధిలోని గోళ్ళపాడు గ్రామంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి సెంటర్లలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి ప్రభుత్వం అమ్మఒడి పథకం ద్వారా అందిస్తున్న రూ.15 వేలు (సంవత్సరానికి) అందుకోవాలని తల్లులకు విజ్ఞప్తిచేశారు.

కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, దావల ప్రేమ్‌కుమార్, మేదే వెంకట రమణ, కుట్టు శిక్షణ ఉపాధ్యాయురాలు పూర్ణిమ, గ్రామంలో శిక్షణ తీసుకుంటున్న మహిళలు పాల్గొన్నారు. ■



# డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం

**గుంటూరు**

**కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో బాలాజీ నగర్‌లోని వేస్ట్ పిక్కర్లకు అవగాహనా కార్యక్రమాలను (మేదే గూర్చి) నిర్వహించడం జరిగింది.**

ఈ కార్యక్రమంలో డి.బి.ఆర్.సి. రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ గారు పాల్గొన్నారు. నిరక్షరాస్యులు మరియు తమ చుట్టూ జరుగుతున్న సమాజంలోని మార్పులను గూర్చి కనీసం అవగాహన కూడా లేనటువంటి వేస్ట్ పిక్కర్లకు అల్లడి దేవకుమార్ గారు మేదే ప్రాముఖ్యతను వివరించారు. నానాటికి శ్రమ దోపిడీకి గురి అవుతున్నప్పటికీ సమాజం నుండి కనీస గుర్తింపు, సామాజిక భద్రత లేనటువంటి పరిస్థితులలో వీరు జీవిస్తున్నారు. కాబట్టి వేస్ట్ పిక్కర్స్ అందరూ ఐకమత్యంతో గళమెత్తి సమస్యల కోసం పోరాడి సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తూ జీవన ప్రమాణాల్ని మెరుగుపరుచు కోవాల్సిందిగా కోరారు.

'మేడ్' రాష్ట్ర అధ్యక్షులు ఎమ్. దేవపాల్ గారు మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లందరూ తమ పిల్లల్ని ఖచ్చితంగా బడికి పంపి వారి ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ■





# విద్యాభివృద్ధికి విలువైన పథకాలు

## విద్యారంగం

2011 జనగణన ప్రకారం రాష్ట్రంలో అక్షరాస్యత 67.35%. ఇది పురుషుల్లో 74.77%, మహిళల్లో 59.96%గా ఉంది. జాతీయ అక్షరాస్యత సగటు (72.98%)తో పోలిస్తే రాష్ట్ర సగటు అక్షరాస్యతా రేటు తక్కువగా ఉంది. రాష్ట్రంలో 2018-19లో అన్ని రకాల పాఠశాలల్లో మొత్తం విద్యార్థుల నమోదు 70.41 లక్షలు. ఇందులో 1-5వ తరగతుల వారు 36.08 లక్షలు (51.24%), 6-8వ తరగతుల వారు 20.95 లక్షలు (29.76%), 9-10వ తరగతుల వారు 113.38 లక్షల (19%) మంది ఉన్నారు. 2018-19లో బడి మానేసిన విద్యార్థుల సగటు రేటు ప్రాథమిక స్థాయి (1-5వ తరగతి), ఎలిమెంటరీ స్థాయి (1-8వ తరగతి)లో సున్నా శాతంగా, సెకండరీ స్థాయి (9-10వ తరగతి)లో 3.94%గా ఉంది. ప్రభుత్వం రాజన్న బడిబాట కార్యక్రమం ద్వారా పిల్లల ం బడి మానేయకుండా ఉండటానికి కృషి చేస్తోంది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు చేపడుతోంది. విద్యపై ఖర్చు చేసే ప్రతి రూపాయి మానవ మూలధన అభివృద్ధికి తోడ్పడుతుంది.

## సర్వశిక్షా అభియాన్




బడి మానేసిన విద్యార్థులు, అనాథలు, సెమీ అనాథలు; షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన బాలికల కోసం రాష్ట్రంలో 352 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను (KGBV) ఏర్పాటు చేశారు. 2018-19లో ఈ పాఠశాలల్లో 71,495 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. ఇదే ఏడాదిలో 31 కేజీబీవీలను ఇంటర్మీడియట్ స్థాయికి పెంచారు.

## మధ్యాహ్న భోజన పథకం

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు తోడ్పడే అత్యంత సమర్థవంతమైన అభివృద్ధి కార్యక్రమాల్లో మధ్యాహ్న భోజన పథకం ఒకటి. ఈ పథకాన్ని రాష్ట్రంలోని 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్నారు. దీన్ని 2010 నుంచి ప్రత్యేక శిక్షణా కేంద్రాల (NCLP) కు విస్తరించారు. ఈ పథకం కింద 2013-14 నుంచి మోడల్ స్కూళ్లు కూడా లబ్ధి పొందుతున్నాయి. మధ్యాహ్న



భోజన పథకం అమలుకు అయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో కేటాయిస్తున్నాయి. 2018-19 (2018 ఆగస్టు 1) నుంచి 100 శాతం రాష్ట్ర నిధులతో ఈ పథకాన్ని ఇంటర్మీడియట్‌కు కూడా విస్తరించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచడం, వారి ఆకలిని తీర్చడం, లింగ అంతర్యాన్ని తగ్గించి సామాజిక సమానత్వాన్ని పెంపొందించడం, పోషకాహార లోపాన్ని నివారించడం, పాఠశాల భాగస్వామ్యం, మహిళా సాధికారతను ప్రోత్సహించడం, పాఠశాల భాగస్వామ్యం, మహిళా సాధికారతను ప్రోత్సహించడం లాంటివి మధ్యాహ్న భోజన పథకం ప్రధాల లక్ష్యాలు. 2018-19లో ఈ కార్యక్రమం కింద రాష్ట్రంలో 37.22 లక్షలు మంది విద్యార్థులు లబ్ధి పొందారు. ఇందులో 17.61 లక్షల మంది ప్రాథమిక, 12.42 లక్షల మంది ప్రాథమికోన్నత, 7.18 లక్షల మంది ఉన్నత పాఠశాలలకు చెందిన పిల్లలు ఉన్నారు. ఈ పథకంలో భాగంగా అన్నం, సాంబారు, పులిహోర; వీటితోపాటు 2018-19 నుంచి వారానికి 5 గుడ్లను కూడా అందజేస్తున్నారు. ఈ పథకంలో అందించే ఆహార నాణ్యతను మెరుగుపరచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కుక్-కమ్-హెల్పర్‌ల గౌరవ వేతనాన్ని రూ.1000 నుంచి రూ.3000కు పెంచింది. 2019-20కి గానూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలుకు బడ్జెట్‌లో రూ.1077 కోట్లను కేటాయించింది.

## జగనన్న అమ్మఒడి పథకం

రాష్ట్ర ప్రభుత్వం 2019-20 విద్యా సంవత్సరం నుంచి పిల్లలను పాఠశాలలకు పంపే తల్లులకు ఆర్థిక సాయం అందించడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాల్లో అమ్మఒడి పథకం ఒకటి. దీని కింద తల్లులకు రూ. 15000 అందిస్తారు. మొదట దీన్ని 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మాత్రమే అనుకున్నప్పటికీ తర్వాత



ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా వర్తించజేయాలని నిర్ణయించారు. ఈ పథకంలో ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపే తల్లులు కూడా లబ్ధిదారులే. ఇది కుటుంబంలో ఒకరికి మాత్రమే వర్తిస్తుంది. దీన్ని దారిద్ర్య రేఖకు దిగువన (BPL) ఉన్న కుటుంబాలకు మాత్రమే వర్తింపజేస్తారు. సుమారు 43 లక్షల మంది తల్లులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కలగుతుందని రాష్ట్ర ప్రభుత్వ అంచనా. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 2020 జనవరి 26న రూ. 15000 చొప్పున లబ్ధిదారులకు అందించనున్నారు. ఈ పథకం అమలుకు 2019-20 రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 6,455.80 కోట్లు కేటాయించారు.

## జగనన్న విద్యా దీవెన

పదో తరగతి తర్వాత పై చదువులు చదివే విద్యార్థుల (పోస్ట్ మెట్రిక్ కోర్సులు) తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన పథకాన్ని తీసుకువచ్చింది. దీని ద్వారా షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, కాపు, ఈబీసీ, దివ్యాంగులైన విద్యార్థులక కుటుంబాలపై అధిక భారం మోపే ఆహారం, ప్రయాణం, వసతి, పుస్తకాలు తదితర ఖర్చులను తగ్గించడానికి ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ. 20,000లను అందజేస్తారు. దీని ద్వారా సుమారు 15.5 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారు. ఈ పథకానికి 2019-20 రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 4,962.3 కోట్లను కేటాయించారు.



## వై.ఎస్.ఆర్. విద్యోన్నతి

సివిల్ సర్వీస్ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ప్రొఫెషనల్ గైడెన్స్ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం కింద ఏటా 3850 సీట్లు కేటాయిస్తారు. ఇందులో కులాల వారీగా ఎస్సీ (700), ఎస్టీ (300), కాపు (750), బ్రాహ్మణులకు (50 సీట్లను కేటాయించారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని వైఎస్ఆర్ విద్యోన్నతిగా మారుస్తూ 2019 జులై 11న ఉత్తర్వులను జారీ చేసింది. గతంలో దీన్ని ఎన్టీఆర్ విద్యోన్నతిగా పిలిచేవారు. దీనికి ఎంపికైన విద్యార్థులకు గుర్తింపు పొందిన ఇన్‌స్టిట్యూట్‌లలో శిక్షణ అందిస్తారు. రెండేళ్లుగా యూపీఎస్సీ సివిల్ సర్వీసుకు ఎంపికైన విద్యార్థుల సంఖ్య ఆధారంగా శిక్షణ సంస్థలను టాప్ 5, టాప్ 6-10, ఇతర ఇన్‌స్టిట్యూట్‌లు అనే మూడు కేటగిరీలుగా విభజించారు. దీనిలో భాగంగా మొదటి కేటగిరిలోని ఇన్‌స్టిట్యూట్‌కు రూ. 1,30,000; రెండో కేటగిరి ఇన్‌స్టిట్యూట్‌కు రూ. 1,15,000; మూడో కేటగిరి ఇన్‌స్టిట్యూట్‌కు రూ. 1,00,000ను అభ్యర్థి ఫీజుగా చెల్లిస్తారు. శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు 80 శాతం బయోమెట్రిక్ హాజరు ఆధారంగా నెలకు స్టయిఫండ్ కింద హైదరాబాద్, ఇతర మెట్రోపాలిటన్ నగరాల్లో రూ. 10,000, సంబంధిత ఇన్‌స్టిట్యూట్ ఢిల్లీలో ఉంటే రూ. 12,000ను అందిస్తారు. దీంతోపాటు అన్ని కేటగిరీల అభ్యర్థులకు ప్రయాణ ఖర్చు కింద ఒకసారి రూ. 2000ను ఇస్తారు. అదనపు అలవెన్సుల్లో భాగంగా మ్యాగజైన్ అలవెన్సు కింద రూ. 1000, ఇంటర్వ్యూలకు ఎంపికయ్యే అభ్యర్థులకు ఇతర అలవెన్సుల కింద రూ. 10,000 ఇస్తారు.

### విద్యారంగ పథకాలకు కేటాయింపులు
**(2019-20 సంవత్సరానికి)**

| పథకం | కేటాయింపులు |
|---|---|
| జగనన్న అమ్మఒడి | 6455.80 |
| పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన | 1500 |
| మధ్యాహ్న భోజన పథకం | 1077 |
| వైఎస్ఆర్ పాఠశాల నిర్వహణ గ్రాంట్ | 160 |
| కేంద్రీయ వంటశాలల నిర్మాణం, అక్షయపాత్ర ఫౌండేషన్ | 100 |

## వైఎస్ఆర్ పాఠశాలల నిర్వహణ నిధి

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల నిర్వహణకు ఇచ్చే నిధులను ఇక నుంచి వైఎస్ఆర్ పాఠశాలల నిర్వహణ నిధిగా పేరు మార్చనుంది. 2019-20కి వైఎస్ఆర్ పాఠశాలల నిర్వహణ గ్రాంటు కింద రూ. 160 కోట్లను కేటాయించారు.

## బడ్జెట్ నిధులు

2019-20 రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి గత ఏడాది కంటే 34.87 శాతం నిధులను పెంచింది. 2019-20 మొత్తం బడ్జెట్‌లో విద్యా రంగానికి 14.31 శాతం నిధులను కేటాయించింది. 2019-20 బడ్జెట్‌లో మొత్తం విద్యారంగానికి రూ. 32,618.46 కోట్లు, సాంకేతిక విద్యకు రూ. 580.29 కోట్లు కేటాయించారు.

## మౌలిక సదుపాయాలు



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ప్రమాణాలను మెరుగుపరిచి కార్పొరేట్ పాఠశాలలతో సమానంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునికీకరణ కార్యక్రమాలను ప్రారంభించనుంది. దీనికోసం 2019-20కి గానూ రూ. 1500 కోట్లను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించారు. ◆

ప్రభుత్వ
పాఠశాలల్లో సంక్షేమ వసతి
గృహాలలో మెరుగైన వసతి, సౌకర్యాలను
మెరుగుపర్చాలని, విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా
అమలు చేయాలని **దళిత బహుజన రిసోర్స్ సెంటర్**
ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లో జరిగిన

# విద్యా చైతన్య యాత్ర సందర్భంగా జరిగిన కార్యక్రమాలు...

**మే 10 నుండి జూన్ 10 వరకు**



విద్యా చైతన్య యాత్ర కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గుంటూరు సర్వశిక్షా అభియాన్ పి.డి.పిల్లి రమేష్




ప్రకాశం జిల్లా



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్































దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# పేదల సామాజిక భద్రతకు అందిస్తున్న 13 రకాల పింఛన్లు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ పెన్షన్ కానుక పేరుతో 13 రకాల సామాజిక భద్రత పింఛన్‌లను అందిస్తోంది. ఈ పింఛన్‌లు పొందడానికి కావాల్సిన అర్హతలు, ఏఏ రకాల పింఛన్లకు ఎటువంటి ధ్రువీకరణ పత్రం కావాలి, ఎవరికి దరఖాస్తు చేసుకోవాలి తదితర వివరాలపై సమగ్ర సమాచారం.**

## వృద్ధాప్య పింఛన్



ఆధార్ కార్డు ప్రకారం వయస్సు 60 ఏళ్లు నిండిన వారై ఉండాలి. నెలకు రూ. 2,250 ఇస్తారు.

## వితంతు పింఛన్



ఆధార్ కార్డు ప్రకారం వయసు 18 సంవత్సరాలు నిండిన వితంతువులు ఈ పింఛన్ పొందడానికి అర్హులు. వితంతువులు భర్త మరణ ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి. నెలకు 2,250 ఇస్తారు.

## వికలాంగుల పింఛన్



నెలకు రూ. 3 వేలు ఇస్తారు. వయసుతో సంబంధం లేకుండా 40 శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్నట్లు ప్రభుత్వ మెడికల్ బోర్డు వారిచే అంగవైకల్య (SADAREM) జారీచేసిన ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి.

## ఒంటరి మహిళ పింఛన్



గ్రామీణ ప్రాంతాల్లో నివశించేవారి వయస్సు, ఆధార్ కార్డు ప్రకారం 30 ఏళ్లు, పట్టణ ప్రాంతాల్లో అయితే 35 ఏళ్లు నిండినవారు అర్హులు. భర్త నుంచి విడాకులు తీసుకున్నవారు, విడాకులు తీసుకోకుండా సంవత్సరం నుంచి ఎడబాటుతో ఉన్న ఒంటరి మహిళలు, అసలు పెళ్లి చేసుకోకుండా ఒంటరిగా జీవిస్తున్నవారు ఈ పింఛన్ పొందటానికి అర్హులు. ఒంటరి మహిళ ధ్రువీకరణ పత్రాన్ని తహసీల్దార్ నుంచి తీసుకోవాలి. నెలకు 2,250 ఇస్తారు.

## పింఛన్ పొందడానికి కావాల్సిన అర్హతలు...

- లబ్ధిదారులు తప్పనిసరిగా దారిద్ర్యరేఖకు దిగువన ఉండాలి.
- తెల్ల రేషన్ కార్డు ఉండాలి. ఆ కార్డు ప్రస్తుతం అమలులో ఉంటేనే అర్హులు.
- ఆధార్ కార్డు ఉండాలి.
- ప్రజా సాధికార సర్వే డేటాలో నమోదు కావాలి
- లబ్ధిదారులు స్థానిక నివాసులై ఉండాలి.
- ప్రస్తుతం ఒక రేషన్ కార్డులో ఒక్కొక్కరికి మాత్రమే పింఛన్ ఇస్తారు.
- 80 శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్నవారు ఒక రేషన్ కార్డు సభ్యులలో ఉంటే ఆ కుటుంబానికి రెండో పెన్షన్ మంజూరు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

## డప్పు కళాకారుల పింఛన్



నెలకు రూ. 3,000 ఇస్తారు. ఆధార్ కార్డు ప్రకారం 50 ఏళ్లు నిండిన వారు అర్హులు. డప్పు కొట్టే వృత్తి చేస్తూ సాంఘిక సంక్షేమ శాఖచే డప్పు కళాకారులుగా గుర్తింపు సర్టిఫికెట్ పొంది ఉండాలి. అర్హులైన డప్పు వృత్తి కళాకారులు, తమ ఆధార్, రేషన్ కార్డు, డప్పు కళాకారుని గుర్తింపు ఫొటో ధ్రువీకరణతో పాటు మీసేవా కేంద్రం ద్వారా పింఛన్‌కు దరఖాస్తులు పంపాలి. సాంఘిక సంక్షేమ శాఖ దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తుంది.

## చర్మకారుల పింఛన్



చెప్పులు కుట్టుకునే వృత్తిలో ఉన్న వారికి రూ. 2,250 ఇస్తారు. ఆధార్ ప్రకారం 50 ఏళ్లు, నిండాలి. చర్మకార, చెప్పులు కుట్టుకునే వృత్తి చేస్తూ సాంఘిక సంక్షేమ శాఖ నుంచి వృత్తి ధ్రువీకరణ పత్రం పొంది ఉండాలి. అర్హులైన చర్మకారులు తమ ఆధార్, రేషన్ కార్డు, చర్మకార వృత్తి గుర్తింపు ఫొటో ధ్రువీకరణతో

దళిత బహుజన రిసోర్స్ సెంటర్, ఆంధ్రప్రదేశ్

మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి. సాంఘిక సంక్షేమ శాఖ దరఖాస్తులను పరిశీలించి అర్హులకు పింఛన్ మంజూరు చేస్తుంది.

## ఎయిడ్స్ బాధితులకు పింఛన్



ఎయిడ్స్ బాధితులకు నెలకు రూ. 2,250 పింఛన్ ఇస్తున్నారు. ఏయిడ్స్ కంట్రోల్ సొసైటీ గుర్తించిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలలో ఏటీఆర్ సెంటర్‌ల ద్వారా అమలు చేస్తారు. ఏటీఆర్ సెంటర్‌లో పేరు నమోదు చేసుకొని ఆరు నెలలు క్రమంగా మందులు వాడినవారు అర్హులు. ప్రతి నెలా పింఛన్‌ను బ్యాంక్ ఖాతాకు జమ చేస్తారు. ఎయిడ్స్ పింఛన్‌దారుల రికార్డును ఏటీఆర్ సెంటర్స్‌వారు నిర్వహిస్తారు. ప్రతి నెలా పింఛన్‌దారుల మందుల వాడకం, వరుసగా మూడు నెలల మందుల కోసం రాని వారి పింఛన్‌లను నిలిపివేస్తారు.

## హిజ్రా పింఛన్



నెలకు రూ 3 వేలు ఇస్తారు. ఆధార్ కార్డు ప్రకారం 18 సంవత్సరాలు నిండినవారు ఈ పింఛన్‌లకు అర్హులు. లబ్ధిదారులు తప్పనిసరిగా ప్రభుత్వ మెడికల్ బోర్డు నుంచి హిజ్రా అనే ధ్రువీకరణ పత్రం తేవాలి.

## కిడ్నీ వ్యాధిగ్రస్తుల పింఛన్



నెలకు రూ. 10 వేలు ఇస్తారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా డయాలసిస్ చికిత్స చేయించుకునే వారు ఈ పింఛన్ పొందడానికి అర్హులు. ప్రతి నెలా పింఛన్ సొమ్మును విడుదల చేస్తారు. అర్హులైన కిడ్నీ వ్యాధిగ్రస్థులు గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలోని డయాలసిస్ చికిత్స సెంటర్‌లలో క్రమం తప్పకుండా చికిత్స పొందుతున్నట్లు వారు పింఛన్ ప్రతిపాదనలను వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రభుత్వానికి పంపాలి. ప్రభుత్వ ఆసుపత్రులలోని డయాలసిస్ చికిత్స సెంటర్లకు చెందిన వారికి మంజూరైన పింఛన్ సొమ్మును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమచేస్తారు. ప్రైవేటు ఆసుపత్రిలోని డయాలసిస్ చికిత్స కేంద్రాలకు చెందిన వారికి మంజూరైన పింఛన్ సొమ్ము వైఎస్ఆర్ పింఛన్ కానుకలతో పాటు ప్రతి నెలా అధికారుల చేత లబ్ధిదారుల ఆధార్ ద్వారా నగదు పంపిణీ చేస్తారు.

## చేనేత పింఛన్



ఆధార్ కార్డు ప్రకారం వయసు 50 ఏళ్ళు నిండాలి. చేనేత వృత్తి చేస్తూ హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ శాఖ అధికారుల నుంచి చేనేత వృత్తి పనివారిగా ధ్రువీకరణ పత్రం తేవాలి. కులాలతో సంబంధం లేదు.

## కల్లుగీత పింఛన్



ఆధార్ కార్డు ప్రకారం వయసు 50 ఏళ్లు నిండిన వారై ఉండాలి. కల్లు గీత వృత్తిలో ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ నుండి ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి.

## మత్స్యకార పింఛన్



ఆధార్ కార్డు ప్రకారం 50 ఏళ్లు నిండాలి. మత్స్యకార వృత్తి చేస్తూ చేపలు పట్టడానికి లైసెన్సు లేక మత్స్యశాఖ జారీ చేసిన సర్టిఫికెట్ తేవాలి. కులాలతో సంబంధం లేదు. సముద్ర, భూభాగ మత్స్యకారులై ఉండాలి.

## అభయహస్తం పింఛన్



డ్వాక్రా గ్రూపుల మహిళలు గతంలో అభయహస్తం పథకంలో సభ్యులుగా చేసి రూ. 3,650 చందాగా చెల్లించిన వారికి 60 ఏళ్ల నుంచి పింఛన్ సొమ్ము నెలకు రూ. 500 మంజూరు చేశారు. వెలుగు శాఖలోని సామాజిక భద్రతా విభాగం రికార్డులను నిర్వహిస్తోంది. అభయ హస్తం పింఛన్ జాబితాను వైఎస్ఆర్ పెన్షన్ పథకంతో అనుసంధానం చేశారు. ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్‌ల ద్వారా వీటిని పంపిణీ చేస్తున్నారు. అభయ హస్తం పింఛన్‌దారులలో వృద్ధాప్య పింఛన్‌లను పొందడానికి అర్హులను గుర్తించి ఆ కేటగిరి పింఛన్‌లలో మార్పు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో
ఏప్రియల్ 1 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు

# ఓటరు చైతన్య ప్రచారోద్యమం

ఏప్రియల్ 1 నుండి 8వ తేదీ వరకు



గుంటూరు జిల్లా




**దళిత బహుజన రిసోర్స్ సెంటర్**

ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా **"ఓటరు చైతన్య ప్రచారోద్యమము"** నిర్వహిస్తున్నట్లు డి.బి.ఆర్.సి. రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ తెలియచేశారు. శనివారం స్థానిక అమరావతి రోడ్‌లోని డిబి.ఆర్.సి. రాష్ట్ర ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో డా॥ బి.ఆర్. అంబేడ్కర్ **"ఒక మనిషికి ఒకే ఓటు, ఒకే విలువ"** అనే సూత్రం ద్వారా దేశంలోని ప్రతి ఒక్కరికి రాజకీయ సమానత్వాన్ని సాధించారని అన్నారు.

గుంటూరు జిల్లా





కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్


ప్రకాశం జిల్లా
Election Commission of India


హైదరాబాద్


ప్రకాశం జిల్లా
ఓటరు చైతన్య ప్రచారోద్యమం


గుంటూరు జిల్లా
సఫాయి కర్మచారులకు
ఓటరు చైతన్య ప్రచారోద్యమం


కృష్ణా జిల్లా
సఫాయి కర్మచారులకు


గుంటూరు జిల్లా
సఫాయి కర్మచారులకు
ఓటరు చైతన్య ప్రచారోద్యమం


పశ్చిమ గోదావరి జిల్లా


హైదరాబాద్


కృష్ణా జిల్లా



# వై.ఎస్.ఆర్. రైతు భరోసా

### వై.ఎస్.ఆర్. రైతు భరోసా విధి విధానాలు:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే రైతులకు ఆర్థిక చేయూతగా అక్టోబర్ 15, 2019 నుండి వై.ఎస్.ఆర్. రైతు భరోసా అనే పథకము రైతు కుటుంబాలకు మరియు కౌలు రైతులకు ప్రతి కుటుంబానికి రూ. 13,500/- సంవత్సరానికి (పి.ఎం. కిసాన్ పథకము లోని రూ. 6000/- లబ్ధితో కలిపి) చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ఈ పథకానికి నోడల్ శాఖగా "రియల్ టైం గవర్నెన్స్' వ్యవహరించును.

### భూ యజమానులకు లబ్ధి:

పి.యం.కిసాన్ పథకం క్రింద ల్యాండ్ సమాచారం ఆధారంగా అర్హులైన భూ యజమానుల కుటుంబాలని వై.ఎస్.ఆర్. రైతు భరోసా పథకములో గుర్తించడం జరుగుతుంది. అదే సమాచారాన్ని ఉపయోగించి వై.ఎస్.ఆర్. రైతు భరోసా పథకం క్రింద వచ్చు లబ్ధి కొనసాగించును.

### పి.యం.కిసాన్ కు సంబంధించి రైతుల నుండి వచ్చు వివిధ ఫిర్యాదులు:

బ్యాంకు ఖాతా వివరములు / రైతుల వివరములను పి.యం.కిసాన్ పోర్టల్‌లో అప్డేట్ కాకపోవుట

అర్హులైన రైతుల జాబితా వెబ్ ల్యాండ్ డేటాతో పోలిక లేకుండుట.

అర్హులైన రైతుల ఆధార్‌తో లాగిన్ అయినప్పుడు "రైతుల వివరములు అందుబాటులో లేవు" అని చూపించుట

కొన్ని ఆధార్ నెంబర్లు రిజిస్టర్ కాబడి ఉండలేదు.

పథకం విధి విధానాల ప్రకారం కుటుంబంలో ఒకరికి మాత్రమే లబ్ధి చేకూరవలెను. కాని ఒకే కుటుంబంలో ఇతర సభ్యులు కూడా లబ్ధిదారుల జాబితాలో ఉండుట.

దేవాదాయ భూముల వివరాలు అప్డేటెడ్ జాబితాలో లేకుండుట.

చనిపోయిన వారి వివరాలు కూడా "ఇంకను అప్డేట్ చేయవలెను" అని చూపించుట.

వ్యవసాయ భూములు ఇళ్ళ స్థలాలుగా గాని, ఆక్వా భూములుగా గాని మారినచో వాటి వివరములు కూడా "ఇంకను అప్డేట్ చేయవలెను" అని చూపించుట.

అనర్హులు కూడా పి.యం. కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందుట.

అనుకున్న సమయానికి అనగా 15 అక్టోబర్ 2019న రైతు భరోసా పథకాన్ని సుజావుగా విడుదల చేయుటకు అర్హులైన భూ యజమానుల వివరాలను వ్యవసాయ శాఖ మరియు రెవెన్యు శాఖ ద్వారా అతి తొందరగా సేకరించి ఆన్లైన్ చేయవలెను.

భూ యజమానుల వివరాలు అప్‌డేట్ చేయునపుడు తప్పనిసరిగా అర్హులైన రైతులందరిని అప్‌డేట్ చేసేలాగా, అనర్హులైన వారిని తొలగించేలాగా జాగ్రత్త వహించవలెను.

### వై.ఎస్.ఆర్. రైతు భరోసా పథకానికి "అనర్హులుగా" ఈ క్రింది తెలిపిన వివరములు కలవారిని పరిగణించవలెను:

సంస్థాగత భూ కమతాలు కలిగిన యజమానులు.

రైతు కుటుంబంలో ఒకరు కాని అంతకంటే ఎక్కువ సభ్యులు నియోజకవర్గంలో ప్రస్తుత హోదా లేక మాజీ హోదా కలిగి యుండుట. మాజీ / ప్రస్తుత మంత్రి పదవి కలిగి యున్న, మరియు మాజీ / ప్రస్తుత రాజ్య సభ / లోక్ సభ / రాష్ట్ర అసెంబ్లీ / లజిస్లేటివ్ కౌన్సిల్లో సభ్యులు కానీ, మాజీ / ప్రస్తుత మున్సిపల్ కార్పోరేషన్ల మేయర్లు కాని, మాజీ / ప్రస్తుత పంచాయతీ ప్రెసిడెంట్లు. వివిధ శాఖలలో



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

పనిచేయుచున్న / మాజీ కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు / కార్యాలయాల ఉద్యోగస్తులు మరియు వాటి క్షేత్రస్థాయి అనుబంధ శాఖలు / ప్రభుత్వ గుర్తింపు పొందిన స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థల ఉద్యోగస్తులు (బహుళ పనులు నిర్వర్తించు సిబ్బంది / నాల్గవ సిబ్బంది / గ్రూప్ డి ఉద్యోగస్తులు తప్ప)

పైన తెలిపిన కేటగిరిలలో రిటైర్డ్ పెన్షనర్ల నెల వారీ పెన్షన్ రూ. 10,000/- అంతకంటే ఎక్కువ ఉన్నవారు (బహుళ పనులు నిర్వర్తించు సిబ్బంది / నాల్గవ తరగతి సిబ్బంది / గ్రూప్ డి ఉద్యోగస్తులు తప్ప)

క్రిందటి సంవత్సరానికి ఆదాయపు పన్ను చెల్లించినచో అర్హులు కారు.

వైద్యులు, ఇంజనీర్లు, లాయర్లు, చార్టెర్డ్ అకౌంటెంట్లు మరియు అర్కిటెక్ట్‌లు వారి వృత్తులను ప్రాక్టీసుగా కొనసాగించేవారు.

ఇళ్ళ స్థలాలుగా మారిన పంట భూములు కలిగియున్న వారు అర్హులు కారు.

రెవెన్యు రికార్డు పరంగా అప్డేట్ చేయని ఆక్వా రైతుల భూములు (పంట పొలాలు ఆక్వా భూములుగా మారిన యెడల)

వాణిజ్య పన్ను / వృత్తి పన్ను / జి.ఎస్.టి. అను చెల్లించిన వారు అర్హులు కారు.

## భూములు లేని కౌలు రైతులకు లబ్ధి:

సంవత్సరానికి రూ. 13,500/- ఆర్థిక సాయాన్ని ఎస్సీ,ఎస్టీ బి.సి. మరియు మైనారిటి కలిగిన భూమిలేని కౌలు రైతులకు కూడా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ పథకంలో లబ్ధి చేకూర్చుటకు భూమిలేని కౌలు రైతులను గుర్తించవలసి యున్నది.

## అర్హత:

వ్యవసాయ / ఉద్యాన / పట్టు పరిశ్రమ సాగుదారులు / కౌలుదారులు మాత్రమే వై.ఎస్.ఆర్. రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి పొందుటకు అర్హులు. కౌలు రైతులు గాని / కుటుంబ సభ్యులు గాని వ్యవసాయ / ఉద్యాన / పట్టు పరిశ్రమ పంటలు సాగుచేయు భూమి కలిగి ఉండరాదు.

ఒకే కుటుంబంలోని ఇతర సభ్యులకు భూమిని లీజుకు ఇచ్చినచో పథకం వర్తించదు.

### ఒక భూమి లేని కౌలుదారు కనీసం కౌలుకు సాగుచేయవలసిన విస్తీర్ణం:

| క్రమ. సంఖ్య | పంట | కౌలు చేయు కనీస భూమి విస్తీర్ణం (ఎకరాలు) |
|---|---|---|
| 1. | ఆహార ధాన్యాలు, అపరాలు, నూనె గింజలు, ప్రత్తి, మిరప, పొగాకు | 1 ఎకరం (0.4 హె.) |
| 2. | కూరగాయలు / పశుగ్రాస పంటలు | 0.5 ఎకరం (0.2 హె.) |
| 3. | తమలపాకు | 0.1 ఎకరం (0.04 హె.) |

ఒక భూ యజమాని ఒక కౌలుదారుతో మాత్రమే లీజు అగ్రిమెంట్ అవ్వవలెను. (కమతా విస్తీర్ణం ఎంతయినాగాని)

ఒక భూమి లేని కౌలుదారు ఒకటి కంటే ఎక్కువ లీజు అగ్రిమెంట్లు చేయుచున్నా, అతనిని ఒక యూనిట్‌గా మాత్రమే పరిగణించాలి.

భూ యజమానులతో పాటు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుటకు ఎస్సీ, ఎస్టీ, బి.సి. మరియు మైనారిటీకి చెందిన ఒక కౌలు రైతు మాత్రమే అర్హులు.

## పథకంలోకి ఎంపిక పద్ధతి:

యజమానుల మరియు భూమి లేని కౌలు రైతుల వివరాలను సంబంధిత పత్రాల ఆధారాలను, గ్రామ / వార్డు వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి సర్వే చేసి సేకరించుదురు.

సమాచార సేకరణ పూర్తైన తరువాత గ్రామ / వార్డు వాలంటీర్లు సమాచార పత్రాలను వెరిఫికేషన్‌కు మరియు సమాచారాన్ని పోర్టల్‌లో పొందుపరచుటకు గ్రామ పర్యవేక్షణ అధికారికి అనగా మేజర్ గ్రామ పంచాయితి అయితే రెవిన్యూ ఇన్స్పెక్టర్ మరియు ఎ.ఇ.ఓ కు మైనర్ గ్రామ పంచాయితీ అయితే వి.ఆర్.ఓ. మరియు ఎం.పి.ఇ.ఒ.కు అందజేయుదురు.

ధృవీకరించిన మరియు గుర్తించిన అర్హుల లబ్ధిదారుల జాబితాను తదుపరి తలెత్తే క్లైముల స్వీకరణకు గాను గ్రామ / వార్డు సచివాలయాల్లో పబ్లిష్ చేయుదురు.

తుది లబ్ధిదారుల జాబితాను ఆయా మండలాల తహశీల్దార్లు మరియు మున్సిపల్ కమీషనర్ల ద్వారా జిల్లా కలెక్టర్ గారికి సమర్పించవలెను. జిల్లా కలెక్టర్ గారు ఆమోదించిన తుది జాబితాను గ్రామ / వార్డు సచివాలయాల్లో పబ్లిష్ చేయవలెను.

**కమిటీలు: డివిజనల్ స్థాయి కమిటి:** 1. డివిజనల్ రెవెన్యు అధికారి 2. సహాయ వ్యవసాయ సంచాలకులు

**మండల స్థాయి కమిటీ:** 1. తహశీల్దార్ – ఛైర్మన్ 2. మండల వ్యవసాయాధికారి – కన్వీనర్ 3. ఎమ్.పి.డి.ఒ / మున్సిపల్ కమీషనర్ – సభ్యులు

**మేజర్ గ్రామ స్థాయి పర్యవేక్షణ అధికారి:** 1. రెవెన్యూ ఇన్స్పెక్టర్ 2. వ్యవసాయ విస్తరణ అధికారి

**మైనర్ గ్రామ స్థాయి పర్యవేక్షణ అధికారి:** 1. గ్రామ రెవెన్యు అధికారి 2. బహుళ ప్రయోజన విస్తరణ అధికారి ■




**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో...**

దళిత గిరిజనుల సామాజిక, ఆర్థికాభివృద్ధిపై గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న **డా॥ చుక్కా నాగభూషణం**, వేదికపై **మురికిపూడి దేవపాల్, దుర్గం సుబ్బారావు, డా॥ బి. శారదాదేవి, డా॥ వై. శ్రీనివాసులు, అల్లడి దేవకుమార్, ఆశ్రయ్ ప్రతినిధి జ్యోతి నీలయ్య** తదితరులు




**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో...**

హైదరాబాద్‌లో నిర్వహించిన 2 రోజుల వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధి **విస్సా కిరణ్‌కుమార్,** డి.బి.ఆర్.సి. **తెలంగాణ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి. శంకర్** తదితరులు


ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్.అంబేద్కర్

దర్శి

## వ్యవసాయ శాఖ అందిస్తున్న పథకాలను దళిత గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి




**దళిత, గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయాభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీ కొర్రా అర్జున్ నాయక్ అన్నారు.** డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో దళిత గిరిజనులకు వ్యవసాయ పథకాలపై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అర్జున్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎస్సీ, ఎస్టీలకు పూర్తి సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. డ్రిప్‌లు, ట్రాక్టర్లు, నాగళ్లు తదితర యంత్రాలను సబ్సిడీ క్రింద అందిస్తున్నామన్నారు. వీటిని పూర్తిగా సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో రాణించాలని సూచించారు. పశుసంవర్థక శాఖ ఏడీ చప్పిడి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పశువులు పెంచుట వలన చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలియచేశారు. గేదెలు, ఆవులు, కోళ్ళు పెంచుట వాటికి ఇన్సూరెన్సు చేయడం వలన మనకు నష్టం జరిగినా ప్రభుత్వం ఇన్సూరెన్స్ ఇస్తుందని తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా కేటాయించిన నిధులను వారి అభివృద్ధికి ఖర్చు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, వ్యవసాయ శాఖలకు ప్రభుత్వం సబ్‌ప్లాన్ క్రింద కేటాయిస్తున్న నిధులు సక్రమంగా ఖర్చు అయ్యే విధంగా చూడాలని ఆయన కోరారు. ఇంకా సమావేశంలో డి.బి.ఆర్.సి. ఏరియా కోఆర్డినేటర్ యర్రగుంట్ల ఇస్సాకు, వివిధ గ్రామాల నుండి కౌలు రైతులు, రైతులు పాల్గొన్నారు. •

---

ఏలూరు




**సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయశాఖ డీడీ పి. వరలక్ష్మి అన్నారు.** ఏలూరు లోని స్థానిక లేడీస్ క్లబ్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన దళిత, గిరిజన రైతుల అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వరలక్ష్మి గారు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సబ్సిడీ విత్తనాలు, పరికరాలు, స్ప్రేయర్ల ప్రాధాన్యతను రైతులకు వివరించారు. డీ.బీ.ఆర్.సి. రాష్ట్ర కార్యదర్శి మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ విజయభాస్కరరావు మాట్లాడుతూ పశువులకు రోజుకు 30 కిలోల పచ్చగడ్డి, 5 కిలోల ఎండుగడ్డితో మేపితే అధిక పాల దిగుబడులు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా దళిత రైట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. మణిసింగ్, రిటైర్డ్ అగ్రికల్చర్ జేడీ ప్రసాద్, సేవా మిషన్ అధ్యక్షుడు నికోలా, డి.బి.ఆర్.సీ. కోఆర్డినేటర్లు గోసాల ఝాన్సీరాణి, సింగవరపు జ్యోతి, న్యాయవాది భాస్కరరావు, మోహన్‌చంద్ర, విజయకుమార్, మేదర అజయ్‌బాబు, నేతల రమేష్ తదితరులు పాల్గొన్నారు. •

**సత్తెనపల్లి**




**ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జీవి సత్య నారాయణ అన్నారు.**

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో దళిత, గిరిజన కౌలు రైతుల వ్యవసాయ అభివృద్ధిపై అవగాహన సదస్సు జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నవరత్నాల పథకాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయ శాఖాధికారి శ్రీధర్ రెడ్డి మాట్లడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం రైతులకు వరమన్నారు. కార్యక్రమంలో డీబీఆర్‌సి జిల్లా కో–ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, ఏరియా కో–ఆర్డినేటర్ మేడా వెంకటరమణ, భట్లూరి కోటేశ్వరరరావు, దావల ప్రేమ్ కుమార్, భట్లూరి బాబు, నందిగం యల్లమందయ్య, జిర్రా దాసు తదితరులు పాల్గొన్నారు. •

---

**విజయవాడ**

# వివక్ష లేని గృహకల్ప విధానాన్ని రూపొందించాలి

**ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్ష లేని గృహకల్ప విధానాన్ని రూపొందించాలని దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వచ్చే ఉగాది నాటికి 25 లక్షల ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.**

విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో దళిత, గిరిజనులు ఎదుర్కొంటున్న ఇల్లు, ఇళ్ళ స్థలాల సమస్యలపై దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం జరిగింది. నగరంలో కొండలు, కాలువ గట్లు, రోడ్ల ప్రక్కన తాత్కాలిక ఇళ్ళు నిర్మించుకొని నివశిస్తున్న వారికి ఆయా స్థలాలపై నివాస హక్కును కల్పించాలని కోరారు. అపార్ట్‌మెంట్లు నిర్మించి ప్లాట్ల కేటాయింపులో వారికి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. గ్రామాల్లో ఉపాధి కోల్పోయిన దళిత వ్యవసాయ కూలీలు వలస కూలీలుగా పట్టణాలకు చేరి దుర్భర జీవనం సాగిస్తున్నారని అన్నారు. వారంతా అద్దె ఇంటి యజమానుల వివక్షకు గురవుతున్నారన్నారు. వలస కూలీలకు మేలుచేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. జిల్లా కన్వీనర్ జామి రమాదేవి మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో దళిత, గిరిజనులు ఇళ్ళ స్థలాల కోసం దరఖాస్తులు చేసుకున్నా పట్టించుకోలేదన్నారు. నగరంలో చెత్త సేకరించడం ద్వారా జీవనం సాగిస్తున్న వారికి రేషన్ కార్డులు, ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని కోరారు.



ఈ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి, స్వర్ణకుమారి, బాలస్వామి, వైసీఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. •

# గ్రామ, పట్టణ వాలంటీర్ల వ్యవస్థ

## వాలంటీర్ల విధులు

• ప్రాంతాలను బట్టి తమకు నిర్దేశించిన యాభై, వంద ఇళ్ల ప్రజల పూర్తి సమాచార సేకరణ వీరి విధి ఇంకా... ప్రజల వ్యక్తిగత, సామాజిక అవసరాలు గుర్తించి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక • వివిధ పథకాల కింద ప్రజలు పొందిన ప్రయోజనాలపై నివేదిక రూపకల్పన • ప్రజల జీవన నైపుణ్యాలు పెరిగేలా ఉద్యోగ, ఉపాధికి మార్గదర్శకం • కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం • అర్హులైన వారికి ప్రయోజనాలు అందేలా సహకారం • రహదారులు, వీధి దీపాలు, మురుగునీటి పారుదల సమస్యలపై దృష్టి • తాగునీటి సదుపాయం • పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత, ప్రాథమిక విద్యకు ప్రాధాన్యం

## బాధ్యతలు

• ప్రజావసరాలపై సేకరించిన సమాచారాన్ని ఆయా ప్రభుత్వ శాఖలు గ్రామస్థాయి అధికారులకు అందించడం.
• ఫిర్యాదుల పరిష్కారానికి గ్రామ పంచాయతీతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం • అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సాయంపై దరఖాస్తులు తీసుకొని ఆయా శాఖలు మంజూరు చేసి అనుమతి పత్రాలు గడువులోగా అందించడం. • పరిధిలోని కుటుంబాలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ వారి తదుపరి అవసరాలు గుర్తించడంతోపాటు అప్పటికే మంజూరైన పథకాల సక్రమ వినియోగం కోసం మార్గనిర్దేశం చేయడం • విపత్తుల నిర్వహణ, ఆకస్మిక సంఘటనల నేపథ్యంలో నిర్దేశిత కుటుంబాలకు తగిన సహాయం అందించడం

**నెలవారీ సేవలు:** • పింఛన్ల పంపిణీ • రేషన్ పంపిణీ • ఇమామ్, మౌలీలకు రూ. 15 వేల వేతనం • చర్చి ఫాస్టర్లకు రూ. 5 వేల గౌరవ వేతనం.

**ఏటా అందించేవి:** • విద్యార్థులకు బోధన రుసుములు •అమ్మఒడి రూ. 15 వేలు పంపిణీ • రైతు భరోసా రూ. 12,500 పంపిణీ •45 ఏళ్ళు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు వైఎస్సార్ చేయూత • స్వయం ఉపాధి సంఘాలకు వై.యస్.ఆర్ ఆసరా ఉత్తర్వులు / మొత్తం పంపిణీ •నాయీ బ్రహ్మణులు, రజకులకు రూ. 12,500 ఆర్థిక సాయం అందజేత •చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయం రూ. 10,500 అందజేత • చేనేత కుటుంబాలకు ఆర్థిక సాయం మంజూరు ఉత్తర్వుల అందజేత •హాజ్ యాత్రకు వెళ్లేవారికి ఆర్థిక సాయం మంజూరు ఉత్తర్వుల అందజేత •హోలీలాండ్ యాత్రకు వెళ్లే వారికి ఆర్థిక సాయం ఉత్తర్వుల అందజేత •దేవాలయాల అర్చకులకు జీతాలు, ధూప, దీప, నైవేద్య ఖర్చులకు సాయం ఉత్తర్వుల అందజేత.

**అవసరమైనపుడు అందించేవి:** • రేషన్ / ఆరోగ్యశ్రీ కార్డులు • అన్ని రకాల ధ్రువపత్రాలు • వివిధ కార్పొరేషన్ల నుంచి సాయంపై ఉత్తర్వుల అందజేత • ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ • వై.ఎస్సార్ బీమా పథకంలో ఎస్సీ, ఎస్టీ మైనారిటీల కుటుంబాల దరఖాస్తులపై బీమా ఉత్తర్వులు / సాయం పంపిణీ • గొర్రెలు, పశువుల బీమా మంజూరు ఉత్తర్వుల అందజేత • వై.ఎస్సార్ పెళ్ళి కానుక మంజూరు ఉత్తర్వుల అందజేత • భూ యాజమాన్య / పట్టాదారు పాస్ పుస్తకాల అందజేత • ఇళ్లకు విద్యుత్తు సరఫరా కనెక్షన్లు • భవన నిర్మాణ అనుమతుల అందజేత • తాగునీటి కుళాయి కనెక్షన్లు

# సఫాయి కర్మచారీల
## సంక్షేమానికి ప్రత్యేక పథకాలను రూపొందించాలి

**సఫాయి కార్మికులైన పారిశుధ్య కార్మికులు మరియు వేస్ట్ పిక్కర్ల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలను రూపొందించాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.**

సహకరిస్తున్న వేస్ట్ పిక్కర్స్‌కు పక్కా గృహాలు నిర్మించాలని ఆయన కోరారు. గ్రీన్ వర్కర్స్ సమన్వయకర్త చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్స్ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందటానికి వేస్ట్ పిక్కర్స్ సహకార సంఘం ఏర్పాటు చేసి వారు




విద్యా చైతన్య ప్రచార యాత్రలో భాగంగా బడిలో చేరిన వేస్ట్ పిక్కర్ల పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మెప్మా రాష్ట్ర కో ఆర్డినేటర్ **ఆదినారాయణ**

అంబేడ్కర్ భవన్ వద్ద గల ఎస్సీ ఎంప్లాయిస్ వెల్‌ఫేర్ అసోసియేషన్ సమావేశపు హాలులో డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేస్ట్ పిక్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై జరిగిన అవగాహన సమావేశంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. సమాజానికి పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలను, శ్రమను గుర్తించి వారికి వేతనాలు 18 వేలు రూపాయలు పెంచుతున్నట్లు మన రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రకటనను అందరూ హర్షించాలని అన్నారు. నిత్యం శ్రమించి రోడ్లమీద పనికిరాని చెత్తను సేకరించి వాటిని పునరుత్పత్తి చేయడానికి ఉన్న స్థితి నుండి ఉన్నతమైన స్థితికి తీసుకురావడం కోసం డి.బి.ఆర్.సి. కృషి చేస్తుందని, అదేవిధంగా ప్రభుత్వం వారికి ప్రత్యేకమైన పథకాలు రూపొందించి వారి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

"మేడ్" రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ వేస్ట్‌పిక్కర్స్ పిల్లల ను చెత్త ఏరడానికి తీసుకువెళ్ళకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి పథకం ద్వారా సంవత్సరానికి ప్రతి పిల్లవానికి ఇచ్చే 15 వేలు రూపాయలు వినియోగించుకొని పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాలని ఆయన అన్నారు.

మెప్మా గుంటూరు పట్టణ మిషన్ మేనేజర్ యం.డి. ఆలీఫా సుల్తాన్, మరియు షేక్ బాజీ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్‌గా ఉన్న వీరందరూ గ్రూపుల ుగా ఏర్పడి పొదుపు చేసుకున్నట్లయితే వీరికి ప్రభుత్వము ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని, అదే విధంగా వీరు డి.బి.ఆర్.సి. మరియు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వై.యస్.ఆర్. రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పాపతోటి ఆంబేద్కర్ మాట్లాడుతూ 45 సంIIలు నిండిన ప్రతి ఎస్సీ, ఎస్టీ, బి.సి., మహిళలకు ప్రభుత్వము ఆసరా పథకం ద్వారా 15 వేలు రూపాయలు ఇస్తుందని అందరూ దీనిని ఉపయోగించుకోవాలని అన్నారు. మెప్మా రాష్ట్ర మిషన్ మేనేజర్ ఆర్. ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో డి.బి.ఆర్.సి. సంస్థ వేస్ట్ పిక్కర్లను సమీకరించి వారి ఆర్థి కాభివృద్ధి కోసం కృషి చేస్తుండడం పట్ల వారికి అభినందనలు తెలియజేశారు.

వేస్ట్ పిక్కర్స్ ప్రైవేటు వ్యక్తుల దగ్గర అధిక వడ్డీలకు ఋణాలు తీసుకొని ఇబ్బందులు పడుతున్నారని, అయితే వారు గ్రూపుల ుగా ఏర్పడి పొదుపు చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం నుండి అన్ని రకాలుగా సంక్షేమ పథకాలు పొందటానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఈ విద్యా సంవత్సరంలో క్రొత్తగా పాఠశాలలో ప్రవేశం పొందిన వేస్ట్ పిక్కర్ల పిల్లలకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా డా॥ బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డి.బి.ఆర్.సి. నగర కోఆర్డినేటర్ల వద్దే రవితేజ, మంజుల, విజయకుమార్, మల్లెల చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు. •


కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

గుంటూరు




గుంటూరులో నిర్వహించిన బడ్జెట్ విశ్లేషణ సభలో మాట్లాడుతున్న **కొరివి వినయకుమార్**

# ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై
## సామాజిక తనిఖీ నిర్వహించాలి

**గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై సామాజిక తనిఖీ నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎ.సి. కళాశాల సమావేశ మందిరంలో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో దళిత గిరిజనుల దృక్పథంలో బడ్జెట్ విశ్లేషణ సభలో ఆయన ప్రధానవక్తగా పాల్గొని ప్రసంగించారు.**

వినయ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ క్రింద గత 5 సంవత్సరాల్లో రూ. 53,400 కోట్లు కేటాయించి రూ. 48,362 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వ లెక్కలు తెలియజేస్తున్నాయని వివరించారు. సబ్‌ప్లాన్ చట్టం సెక్షన్ 23 ప్రకారం నిధుల వినియోగంపై సంవత్సరానికి ఒకసారి సామాజిక తనిఖీని నిర్వహించాల్సి ఉండగా గడచిన 5 సంవత్సరాల్లో కనీసం ఒకసారి కూడా సామాజిక తనిఖీ నిర్వహించలేదని వివరించారు. సామాజిక న్యాయం చేస్తానని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిధుల వినియోగంపై సామాజిక తనిఖీ నిర్వహించి వాస్తవ నివేదికను అసెంబ్లీలో చర్చకు పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నుండి నిధులు పొందుతున్న అన్ని ప్రభుత్వ శాఖలు ఆయా వర్గాల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్సీ, ఎస్టీలకు మరియు ఇతర వర్గాలకి మధ్యనున్న అభివృద్ధిలో వ్యత్యాసాన్ని తగ్గించడానికి ఉపయోగించవలసిన నిధుల్లో అత్యధికశాతం అందరికీ వర్తించే సాధారణ పథకాలకు వెచ్చించడం సరికాదని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్తును అందించడానికి నిధులు కేటాయించడం, జలయజ్ఞం వంటి ప్రాజక్టులకు సబ్‌ప్లాన్ నిధుల నుండి బడ్జెటు కేటాయింపును చేయకపోవడం పట్ల తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను అందించే విధానాలను సరళీకృతం చేయాలని కోరారు.

నామినేటెడ్ పదవులను, వివిధ పాలక మండళ్ళలో ఎస్సీ, ఎస్టీ బి.సి. మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించడం ఆహ్వానించదగిన పరిణామమని అన్నారు. •




# సబ్ ప్లాన్ నిధులను వినియోగించుకోవాలి

**కర్నూలు**

**ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సబ్‌ప్లాన్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్ అన్నారు. సెంటర్ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల జ్యోతి అధ్యక్షతన చేనేత భవన్‌లో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ విశ్లేషణ సభ నిర్వహించారు.**

ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం బడ్జెట్ విశ్లేషణపై కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా దేవకుమార్ ప్రభుత్వ శాఖలు, పథకాలకు ఎంతెంత బడ్జెట్ కేటాయించారో వివరించారు. వీటన్నింటిని సక్రమంగా అమలు చేసుకుని దళిత సామాజిక వర్గాలు ఆర్థికంగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో దళిత సమాఖ్య అధ్యక్షుడు కొమ్ముపాలె శ్రీనివాస్, వై.సీ.పీ. నాయకుడు మద్దయ్య, రాజేష్, రాజు, మునయ్య, హుసేన్ తదితరులు పాల్గొన్నారు. ■

# దళితుల సమస్యలపై ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలి

**విశాఖపట్నం**

**ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్ కులాల ప్రస్తుత సామాజిక-ఆర్థిక స్థితి, వ్యత్యాసం, వారి అభ్యున్నతి, సమగ్రాభివృద్ధి కొరకు తీసుకోవాల్సిన చర్యలపై విశాఖపట్నం జిల్లాలో ఆరు మండలాల్లో అధ్యయనం చేశారు.**




ఈ అధ్యయనం దళిత బహుజన రిసోర్స్ సెంటర్, గ్రామ స్వరాజ్య సమితి వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిందని సంస్థ ప్రతినిధి దేవకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక హోటల్‌లో బుధిల్‌పార్కు వద్ద షెడ్యూల్ కులాల ప్రతినిధులు, ప్రొఫెసర్‌లు, దళిత నాయకులు, దళిత మేధావులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎయిడ్ సంస్థ ప్రాంతీయ అధికారి ఎం. ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులంలో అనేక సమస్యలు ఉన్నాయని దానికి సంబంధించి హాజరైన నాటి నుండి షెడ్యూల్ కులాల అభివృద్ధికి సంబంధించిన సలహాలు సూచనలు ఇవ్వాలని, వీరి యొక్క సూచనలు, ఎస్సీ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్శిటీ ఆచార్యులు శామ్యూల్ జాన్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నిధులు పక్కదారి మళ్లించకుండా, కేటాయించిన నిధులను షెడ్యూల్ కులాల అభివృద్ధికి మాత్రమే ఖర్చు చేయాలని సూచించారు. అదేవిధంగా షెడ్యూల్డ్ కులాలు పొందే రుణాలకు బ్యాంకులతో సంబంధం లేకుండా, ఎస్సీ కార్పొరేషన్ వారు ప్రత్యక్షంగా ఎలాంటి ష్యూరిటీ లేకుండా నిధులు మంజూరు చేయాలని కోరారు. దళితుల విద్య, సామాజిక సాంస్కృతిక, ఆరోగ్యపరమైన అభివృద్ధి సాధించాలని, ఆర్థిక అభివృద్ధి ఒక్కటే

చాలదని తెలిపారు. ఈ విధంగా దళితులకు కేటాయించిన భూములను రీ సర్వేచేసి కబ్జాదారులను తొలగించి నిజమైన లబ్ధిదారులకు వాటిని అందజేయాలని మన భూమి పత్రిక ఎడిటర్ సత్యనారాయణ అన్నారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకట్రావు మాట్లాడుతూ షెడ్యూల్ కులాల ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలలో రిజర్వేషన్ పాలసీ అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ స్వరాజ్య కార్యదర్శి బి. రాము, షెడ్యూల్ కులాల ప్రతినిధులు జార్జి బంగారి, డా॥ ఆడమ్స్, ప్రొ॥ అబ్రహం, శ్రీనివాస్ న్యాయవాది పాకా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ■

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఏలూరు

**రైతుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు వరలక్ష్మి కోరారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఏలూరుల లోని లేడీస్ క్లబ్‌లో దళిత గిరిజన రైతులకు వ్యవసాయ అభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.**




కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరలక్ష్మి మాట్లాడుతూ భూమి లేని కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 12,500 సాయంగా అందజేస్తుందని అన్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీలకు మాత్రమే వర్తిస్తుందని అన్నారు. వ్యవసాయ విశ్రాంత అధికారి జి. ప్రసాద్ మాట్లాడుతూ సేంద్రీయ ఎరువుల వినియోగం వల్ల తక్కువ పెట్టుబడితో అధిక రాబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కన్వీనర్ శింగవరపు జ్యోతి, క్షేత్ర సమన్వయకర్త గోసాల ఝాన్సీరాణి పాల్గొన్నారు. ■

# దేశం సమైక్యంగా ఉండటానికి రాజ్యాంగమే కారణం

గుంటూరు

**చర్చించి నిర్ణయాలు తీసుకోవటమే నిజమైన ప్రజాస్వామ్యమని ఎమ్.ఎల్.సి. డొక్కా మాణిక్యవరప్రసాద్ అభివర్ణించారు. ఆదివారము స్థానిక గుంటూరు ఎ.సి. కళాశాలలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా డా॥ బి.ఆర్. అంబేద్కర్-ప్రజాస్వామ్యం అనే అంశంపై చర్చ జరిగింది.**

ప్రధాన వక్తగా పాల్గొని వరప్రసాద్ మాట్లాడుతూ సంవాదము అనేది భారత మూలాల్లోనే ఉందని, సంవాదము ద్వారానే ఎంతటి కఠినమైన సమస్యలనైనా పరిష్కరించుకోవచ్చని అన్నారు. బి.ఆర్. అంబేద్కర్ సత్యాన్వేషణకు నిదర్శనం భారత రాజ్యాంగమేనని, భారత రాజ్యాంగమైన మూల సూత్రాల ద్వారానే దేశాన్ని ప్రపంచంలోనే అతి పెద్ద దేశంగా మలిచారని అన్నారు. దళిత ఉద్యమకారులు ప్రధాన స్రవంతికి దూరంగా ఉండకుండా దళితేతర సమాజంతోటి సంవాదము చేసి సమాజాన్ని ప్రజాస్వామికరించటానికి కృషి చేయాలని కోరారు.

చర్చలో పాల్గొన్న ఎమ్.ఎల్.సి. కె.యస్. లక్ష్మణరావు మాట్లాడుతూ భారతదేశం నేటికి సమైక్యంగా ఉండటానికి కారణం భారత రాజ్యాంగమేనని వివరించారు. ఆర్థిక సంస్కరణలు పేరుతోటి పాలకులు రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజలు వివిధ ప్రాంతాల మధ్య ఉన్న సమానత్వాన్ని సాధించే దిశగా




వారికి రాజకీయ న్యాయంతోపాటు ఆర్థిక, సామాజిక న్యాయం కూడా అందించాలని డా॥ బి.ఆర్. అంబేద్కర్ అనేకమైన ఆర్టికల్స్‌ను రాజ్యాంగంలో పొందుపరిచారని వివరించారు. రాజ్యాంగ విలువలకు, రాజ్యాంగ లక్ష్యాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రయత్నాలను ప్రజలందరూ సంఘటితంగా ఎదుర్కొని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఆయన ఉద్బోధించారు.

ఈ చర్చా కార్యక్రమానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ అధ్యక్షత వహించారు. దేవకుమార్ మాట్లాడుతూ సామాజిక ప్రజాస్వామ్య సూత్రంతో భారత రాజ్యాంగాన్ని పరిపుష్టం చేయటం ద్వారా అంబేద్కర్ వ్యవస్థలకు ప్రజా పునాదిని ఏర్పరచారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, "మేడ్" రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్, ఎస్సీ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేడిద బాబూరావు, దళిత మహాసభ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి విల్సన్, భీమ్‌సేన నాయకులు నేలపాటి భూషణం, కాస సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ జాలాది ఏ సుపాదం, డి.బి.ఆర్.సి. రాష్ట్ర నాయకులు చుక్కా శామ్యూల్ అనిల్ కుమార్, జాన్ కెనడి, తదితరులు పాల్గొన్నారు. ■

# సఫాయి కర్మచారులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రచారోద్యమం

**గుంటూరు నగరంలోని సఫాయి కర్మచారులు, వేస్ట్ పిక్కర్లు మరియు పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్య పరిరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మెప్మా మేనేజర్ ఆర్. ఆదినారాయణ అన్నారు.**

20-9-2019 నాడు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **"సఫాయి కర్మచారుల ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రచారోద్యమం"** కార్యాక్రమాన్ని మెప్మా రాష్ట్ర కార్యాలయం వద్ద ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ నిత్యం పారిశుధ్య





పనుల్లో ఉంటూ, పరిసరాల పరిశుభ్రతకు కృషి చేస్తున్న సఫాయి కర్మచారులందరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పరిశుభ్రతను పాటించాలని కోరారు. సఫాయి కర్మచారుల అభివృద్ధికై కృషి చేస్తున్న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డి.బి.ఆర్.సి.) యొక్క కృషిని ఆయన అభినందించారు. అదేవిధంగా సఫాయి కర్మచారులకు ఉద్దేశించిన వివిధ ప్రభుత్వ పథకాలు వీరికి చేరడంలో డి.బి.ఆర్.సి.కి తగు తోడ్పాటును అందిస్తామని అన్నారు.

డి.బి.ఆర్.సి. గ్రీన్ వర్కర్స్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ తమ ఆరోగ్యాలను, జీవితాలను పణంగా పెట్టి రోడ్లను, మురుగు కాలువలను, డ్రైనేజిలను శుభ్రం చేస్తున్న సఫాయి కర్మచారులు నిజమైన పర్యావరణ పరిరక్షకులని అన్నారు. సఫాయి కర్మచారులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అన్నారు. ఈ ప్రచారోద్యమం గుంటూరు నగరంలో వారం రోజులపాటు జరిగింది.

వారం రోజులపాటు నిర్వహించిన ఈ ప్రచారోద్యమంలో నగర కోఆర్డినేటర్లు వి. రవితేజ, మంజుల ఆధ్వర్యంలో గుంటూరు నందు వేస్ట్ పిక్కర్లు మరియు పారిశుధ్య కార్మికులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత యొక్క ఆవశ్యకతను తెలియజేసి, అందరూ మంచి ఆరోగ్యం కొరకు పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా ప్రోత్సహించడం జరిగింది. ఈ ప్రచారోద్యమంలో పెద్దలతోపాటు చిన్నపిల్లలకు కూడా మంచి ఆరోగ్యపు అలవాట్లను గూర్చి తెలియజేయడం జరిగింది.

వాలంటీర్లు విజయ్‌కుమార్, గోపాలకృష్ణ, రమేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. ■

# వేస్ట్ పిక్కర్ల సామాజిక భద్రతను పరిరక్షిస్తాం

**వేస్ట్ పిక్కర్ల సామాజిక ఆర్థిక భద్రత పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేస్ట్ పిక్కర్ల సమస్యల పరిష్కార వేదికలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.**

వేస్ట్ పిక్కర్ల సామాజిక భద్రత పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేస్ట్ పిక్కర్ల సమస్యల పరిష్కార వేదికలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నగరంలోని వేస్టు పిక్కర్లందరూ ఆధార్ నమోదు కేంద్రాలకు వెళ్ళి తమ పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న నవరత్న పథకాలను పొందడానికి అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. నగరంలో అత్యంత దుర్భరమైన పరిస్థితుల్లో జీవిస్తున్న వేస్ట్ పిక్కర్ల సంక్షేమానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ లాంటి సంస్థలు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబం సొంత గృహము కలిగి వుండేలా ప్రభుత్వ ప్రణాళికలను రూపొందించిందని వాటిలో ప్రథమ ప్రాధాన్యత వేస్ట్ పిక్కర్లకు ఇస్తుందని అన్నారు.

స్థానిక శాసన సభ్యులు మల్లాది విష్ణు మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లు తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించాలని సూచించారు. పిల్లలను పాఠశాలలకు పంపిన ప్రతి తల్లికి ప్రభుత్వము అమ్మఒడి పథకం ద్వారా సంవత్సరానికి రూ॥




15,000/–ల ఆర్థిక సాయం చేస్తుందని తెలిపారు. 45 సం॥లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీ.సీ. మైనార్టీ మహిళలు కుల ధ్రువీకరణ పత్రము, రేషన్ కార్డు, ఆధార్ కార్డు తదితర వివరాలతో దరఖాస్తు చేసుకుంటే వై.యస్.ఆర్. చేయూత పథకం ద్వారా సంవత్సరానికి రూ. 15,000/–లు ఉచితముగా ఇస్తామని తెలిపారు.

నగర కమిషన్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ ద్వారా చేపడుతున్న ఘన వ్యర్థ నిర్వహణలో వేస్ట్ పిక్కర్లకు భాగస్వామ్యమును కల్పిస్తామని హామీ ఇచ్చారు. వేస్ట్ పిక్కర్లు పనికిరాని ప్లాస్టిక్ వస్తువులను సేకరించి అజిత్‌సింగ్‌నగర్‌లో ఏ ర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ఇచ్చి తమ ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చుని, అవసరమైన వారికి పుష్‌కార్ట్‌లు కూడా ఉచితముగా అందజేస్తామని వివరించారు. వేస్ట్ పిక్కర్ల నివాస ప్రాంతాల్లో కనీస వసతి సౌకర్యాలైన మంచినీళ్లు, విద్యుత్తు పారిశుధ్యం తదితర సౌకర్యాలు మెరుగుపర్చుతామని తెలిపారు.

డి.బి.ఆర్.సి. జిల్లా కోఆర్డినేటర్ జామి రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డి.బి.ఆర్.సి. ఎగ్జిక్యూటివ్ సెక్రటరి అల్లడి దేవకుమార్, గ్రీన్ వర్కర్స్ ప్రాజక్టు కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా॥ కె. అర్జునరావు, డి.బి.ఆర్.సి. నగర కో–ఆర్డినేటర్ జి.ఝాన్సీ, న్యాయవాది ఉప్పులేటి అనిత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలో చెత్తను ఏరుకుని జీవిస్తున్న 300 మంది వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు. ■






# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన విధానాలు, చట్టాలు - దళిత బహుజన దృక్పథం

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విధానాలు, చట్టాలు, దళిత బహుజన దృక్పథంపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్, శనివారం గుంటూరు రెవెన్యూ భవన్‌నందు జరిగింది. ఈ వర్క్‌షాప్‌కి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరి అల్లడి దేవకుమార్ అధ్యక్షత వహించారు.**

ముఖ్య అతిథిగా దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ దళిత, గిరిజనులకు వనరులలో వాటా కల్పించే దిశగా ప్రభుత్వ నామినేటెడ్ కాంట్రాక్టులలో 50 శాతం రిజర్వేషన్‌ను కల్పించే చట్టం ఉపయోయపడుతుంది. ఈ వాటా బినామీల పాలుకాకుండా ఉండేందుకు నోడల్ ఏజెన్సీలను ఏర్పాటు చేయాలని దళిత, గిరిజన కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తూ పలం రకాల శారీరక, మానసిక మరియు ఆర్థిక సమస్యలకు మూలమైన మద్యాన్ని నిషేధించే క్రమంలో ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలను బలపరచాలని, అదేవిధంగా మద్యనిషేధ ప్రచారోద్యమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని, బ్యాంకులు, ప్రభుత్వం ఇస్తున్న పంట ఋణాల ప్రోత్సాహకాలు, పెట్టుబడులలో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, రైతులు, కైలుదార్లకు కేటాయించే విధంగా ఆర్థిక పంపిణీ చట్టాన్ని రూపకల్పన చేయాలని, సబ్‌ప్లాన్ నిధులు సద్వినియోగం చేసుకునేందుకు పర్యవేక్షణకు హైకోర్టు జడ్జీని ఇంఛార్జిగా నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని, భూమి, ఖనిజ, భూగర్భ వనరుల కేటాయింపులో కూడా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 శాతం ఇవ్వాలని ఆయన అన్నారు.

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు మహిళలకు సమాన అవకాశాలం కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న చట్ట ఫలాలను ఆయా వర్గాలకు అందించేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని, బీసీ హక్కుల పరిరక్షణ కోసం బీసీ శాశ్వవ కమిషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల సమావేశం హర్షం వ్యక్త చేసింది. బీసీ కమిషన్ ఛైర్‌పర్సన్ పదవిని రాజకీయ నిరుద్యోగలుకు కాకుండా రిటైర్డ్ న్యాయమూర్తిని నియమించాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామము. రాష్ట్ర ఎస్సీ,, ఎస్టీ కమిషన్ ఛైర్ పర్సన్లను కూడా రిటైర్డ్ న్యాయమూర్తిని నియమించే విధంగా చట్టాన్ని సవరించాలని, నిర్ణయాధికారములో భాగస్వామ్యం కల్పించే దిశగా కార్పొరేషన్లు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, దేవాలయ పాలకమండలి వంటి నామినేటెడ్ పదవుల్లో ఎస్సీ, బీసీ లకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షణీయం. ఈ పదవులలో సమర్థవంతమైన సంఘనాయకులకు ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

గత ప్రభుత్వ హయాంలో మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి పునః ప్రారంభించాలని, సంక్షేమ హాస్టళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థినీ విద్యార్థులకు వసతి సౌకర్యాలు మెరుగు పర్చాలని, అమ్మ ఒడి కార్యక్రమం డూప్లికేట్ కాకుండా ఉండేందుకు ఆ పథకాన్ని కేవలం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు మాత్రమే వర్తింపచేయాలని ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా కేవలం

## ప్రతిపాదనలు

■ సమాజంలో అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న చట్ట ఫలాలను ఆయా వర్గాలకు అందించేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి.

■ బీసీ హక్కుల పరిరక్షణ కోసం బీసీ శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల సమావేశం హర్షం వ్యక్తం చేసింది. బీసీ కమిషన్ ఛైర్‌పర్సన్ పదవిని రాజకీయ నిరుద్యోగులకు కాకుండా రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తిని నియమించాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామము. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్ పర్సన్లను కూడా రిటైర్డ్ న్యాయమూర్తిని నియమించే విధంగా చట్టాన్ని సవరించాలని విజ్ఞప్తి చేశారు.

■ నిర్ణయాధికారములో భాగస్వామ్యం కల్పించే దిశగా కార్పొరేషన్లు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, దేవాలయ పాలక మండలి వంటి నామినేటెడ్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షణీయం. ఈ పదవులలో సమర్థవంతమైన సంఘ నాయకులకు ప్రాధాన్య కల్పించాలి.

■ వనరుల్లో వాటి కల్పించే దిశగా ప్రభుత్వ నామినేటెడ్ కాంట్రాక్టులలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టం ఉపయోగ పడుతుంది. ఈ వాటా బినామీల పాలుకాకుండా దళిత, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికోసం పనిచేస్తున్న సంఘాలు, సంస్థలు పర్యవేక్షించాలి.

■ దళిత, గిరిజన కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తూ పలు రకాల శారీరక, మానసిక మరియు ఆర్థిక సమస్యలకు మూలమైన మద్యాన్ని నిషేధించే క్రమంలో ప్రభుత్వము తీసుకుంటున్న విధానాలను బలపరచాలని, అదేవిధంగా మద్య నిషేధ ప్రచారోద్యమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని నిర్ణయించారు.

■ రాష్ట్రంలో వేళ్ళూనుకొనిన కార్పొరేట్ విద్యారంగాన్ని నియంత్రించడానికి ఏర్పాటుచేసిన కమిషన్లతో కలిసి పనిచేయాలని దళిత, బహుజన సంఘాలు నిర్ణయించాయి. విద్యాహక్కు చట్టము ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో 15 శాతం బలహీన వర్గాల పిల్లలకు కేటాయించే విధంగా ప్రభుత్వము కఠిన చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది.

■ సాగుదార్ల చట్టంపై రైతులకు ఉన్న అపోహలను తొలగించి కౌలుదార్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖలు బాధ్యత వహించాలని సమావేశం కోరింది.

■ ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు కేటాయించడంలో ఎస్సీ, ఎస్టీల పట్ల ఎటువంటి వివక్ష చూపని విధానాలను ప్రభుత్వము రూపొందించి అమలు చేయాలి.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు వర్తింప చేయాలని, గత ప్రభుత్వ హయాంలో దిగజారిన ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరిచేందుకు ప్రత్యేక ఆరోగ్యం కోసం బడ్జెట్ కేటాయించాలని ఆయన కోరారు.




సీనియర్ సామాజిక విశ్లేషకులు దుర్గం సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వేళ్లునుకొనిన కార్పొరేట్ విద్యా రంగాన్ని నియంత్రించడానికి ఏర్పాటు చేసిన కమిషన్లతో కలిసి పని చేయాలని దళిత బహుజన సంఘాలు, నిర్ణయించాయని విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రైవేటు విద్యా సంస్థల్లో 25 శాతం బలహీనవర్గాల పిల్లలకు కేటాయించే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని, చట్టాన్ని అమలు చేయని ప్రైవేటు స్కూళ్ళను గుర్తింపు లేకుండా రద్దు చేయాలని ఆయన అన్నారు.

కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగబోయిన రంగారావు మాట్లాడుతూ పంట సాగుదార్ల హక్కుల బిల్లులో వున్న కౌలుదారులు, యజమాని అగ్రిమెంట్ ఖరారు సెక్షన్లను తొలగించి గతములో మాదిరిగానే కౌలుదారులను రైతులుగా గుర్తించాలని, గత ప్రభుత్వము సేకరించిన 10 లక్షల ఎకరాల 'హ్యాండ్ బ్యాంక్'ను వెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రైతు కూలీలకు పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

'మేడ్' రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద వర్గాలను ఆదుకునేందుకు నవ రత్నాలు రూపొందించి అమలు చేస్తుందని, ఆయా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి సంవత్సరానికి 15 వేల

రూపాయలు తల్లిదండ్రులు పొందాలని, ప్రీమెట్రిక్ స్కాలర్షిప్స్ కోసం తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బ్యాంకు ఎకౌంటులు ప్రారంభించి వారి అభివృద్ధికి కృషి చేయాలని, ఉన్నతమైన చదువులు చదువు కోవడానికి విదేశీ విద్యకు ప్రభుత్వము ఇచ్చే ప్రోత్సాహకాలను పొందాలని నవరత్నాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ పెన్షన్ కానుక పేరుతో 13 రకాల సామాజిక భద్రతా పెన్షన్లను అందిస్తుందని, వాటిని గ్రామ స్థాయిలో అవగాహన కల్పించి వారు పొందే విధంగా కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆల్ఇండియా దళిత్ రైట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి మణిసింగ్, గుంటూరుజిల్లా చైల్ట్‌వెల్ఫేర్ కమిటి ఛైర్‌పర్సన్ బొడ్డు సుజ్ఞానరాణి, స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకుల ం డి. కొండలరెడ్డి, ఎస్సీ, ఎస్టీ బ్యాంక్ ఎమ్ప్లాయ్ అసోసియేషన్ నాయకులు మేడికొండ సునిల్‌కుమార్, రెల్లి సంక్షేమ సంఘం నాయకులు అశ్విన్ కుమార్, మాల మహానాడు నాయకులు ఉప్పర్ల విజయభాస్కర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్, కాసా సంస్థ ప్రతినిధి జాలాది ఏసుపాదం, లీఫ్ సంస్థ డైరక్టర్ శిఖా నరసింహారావు, గ్రీన్‌వర్కర్స్ ప్రాజక్టు కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, డి.బి.ఆర్.సి. నాయకులు వెలిచర్ల దుర్గా ప్రసాద్, వివిధ జిల్లాల డి.బి.ఆర్.సి.కోఆర్డినేటర్లు జామి రమాదేవి (కృష్ణా జిల్లా), వేల్పుల జ్యోతి (కర్నూలు జిల్లా), దార్ల కోటేశ్వరరావు (ప్రకాశం జిల్లా), శింగవరపు జ్యోతి (పశ్చిమ గోదావరి), మల్లెల చిన్నప్ప (గుంటూరు జిల్లా), జాన్ కెన్నడి తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముందుగా డా॥ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సుమారు 160 మంది ప్రతినిధులు పాల్గొని వారి అభిప్రాయాలను తెలియజేసి ఒక కార్యాచరణను రూపొందించారు. ■

## తెలంగాణ

# దళిత, గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

**తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేకాభివృద్ధి నిధుల కేటాయింపు చట్టం 2017 ను సక్రమంగా అమలుచేసి దళిత, గిరిజనుల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డి.బి.ఆర్.సి.) ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది.**



2019 జులై 9న మెదక్, 18న కామారెడ్డి, 20న సిద్ధిపేట జిల్లా కేంద్రాలలో జిల్లా బడ్జెట్ మానిటరింగ్ కమిటి సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఆయా జిల్లాల్లో దళితుల భూమి కొనుగోలు పథకం, స్వయం ఉపాధి పథకాలు, సంక్షేమ హాస్టళ్ళ పరిస్థితిపై చర్చించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగింది. మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జాయింట్ యాక్షన్ కమిటిని ఎన్నుకోవడం జరిగింది. సమావేశం అనంతరం సిద్ధార్థ ప్రైవేట్ పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ పథకం క్రింద ఎంపికైన విద్యార్థులను యాజమాన్యం చేర్చుకోక పోవడంతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా 5గురు విద్యార్థులను జాయిన్ చేసుకోవడం జరిగింది.

జులై 23న హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిధుల కేటాయింపు ఖర్చులపై రాష్ట్రస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధుల కేటాయింపు చట్టం అమలుకై నివేదికను రూపొందించడం జరిగింది. వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 13న మరోసారి రాష్ట్ర సదస్సు నిర్వహించి దళిత గిరిజనుల అభివృద్ధికై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేయడం జరిగింది. 2019-20 బడ్జెట్ కేటాయింపులను విశ్లేషించారు. ఆ సదస్సులో అన్నిరాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. ప్రొఫెసర్ కోదండరామ్ (తెలంగాణ జనసమితి), గోవర్ధన్ (సి.పి.ఐ.ఎమ్.ఎల్ న్యూడెమాక్రసి), వెంకటరెడ్డి (ఎమ్.వి.ఎఫ్), ఎమ్. ఆంజనేయులు (సామాజిక కార్యకర్త), రాములు నాయక్ (ఎమ్.ఎల్.సి) మరియు వివిధ సంఘాల ప్రతినిధులు మహేశ్వర్ రాజు, బత్తుల రాంప్రసాద్, శివలింగం, డా॥ ప్రమీల, విజయ పాల్గొన్నారు. నివేదికను కాంగ్రెస్ శాసనసభాపక్ష నాయకుడు భట్టి విక్రమార్క, ఎమ్.ఎల్.ఎ. సీతక్కలకు అందించి అసెంబ్లీలో చర్చించాలని కోరగా అసెంబ్లీలో చర్చ జరిగింది. చివరకు ప్రభుత్వం స్పందించి ఖర్చుకాకుండా మిగిలిపోయిన 400 కోట్ల నిధులను తదుపరి ఆర్థిక సంవత్సరానికి బదలాయిస్తున్నట్లు దళిత అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రకటించారు. ■

# ఉచిత నైపుణ్య శిక్షణ - ఉద్యోగ కల్పన అవకాశాలపై ప్రచారోద్యమం




**ఎస్సీ యువతకు తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణ–ఉద్యోగాల కల్పన అవకాశాలపై దళిత బహుజన రిసోర్స్ సెంటర్ మెదక్, సిద్ధిపేట, కామారెడ్డి, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాలో ప్రచారోద్యమాన్ని నిర్వహించడం జరిగింది. 10 వేల కరపత్రాలను ముద్రించి విస్తృతంగా పంపిణీ చేయడం జరిగింది.**



కార్యక్రమాలను దుబ్బాక శాసనసభ్యులు ఎస్. రాంలింగారెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు అరుణ్‌కుమార్, కామారెడ్డి, వరంగల్ రూరల్ కలెక్టర్లఎస్సీ కార్పొరేషన్ ఇ.డి. లో విడుదల చేశారు. 2019 జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో వరంగల్ రూరల్ జిల్లా దామెర, గెసనెకొండ, వరంగల్ అర్బన్ మండలం హసన్‌పర్తి, రామాయంపేట, బీబి పేట, తదితర మండలాల్లో సదస్సులు నిర్వహించడం జరిగింది. ఆగస్టు 17న బీబీపేటలో జరిగిన సదస్సులో కామారెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు డిఆర్.డి.ఒ. సుధీర్, ఆగస్టు 24న దుబ్బాకలో జరిగిన ఇ.డి. చరణ్‌దాస్, రామాయంపేటలో జరిగిన సదస్సులో చిల్డ్రన్ శిక్షణ సంస్థ ప్రతినిధి భూపాల్‌రెడ్డి, ఎమ్.పి.డి.ఒ. 02 స్కిల్స్ కోఆర్డినేటర్ రవిశంకర్‌లు పాల్గొన్నారు.

2019 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు 2460 మంది యువతకు అవగాహన కల్పించగా 450 మంది ఎస్సీ యువతీ యువతకు ఉచితన నైపుణ్య శిక్షణలు పొందారు. దీనిలో 246 మంది యువత ఉద్యోగాలకు ఎంపిక కాగా, 126 మంది ఉద్యోగాలు చేస్తున్నారు. నెలకు 10 వేల నుండి 16 వేల రూ॥ పారితోషికాన్ని పొందుతున్నారు. ■

# దళిత మహిళలు వ్యవసాయ సంక్షోభం నుండి విముక్తి కావాలి

**దళిత మహిళా రైతులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను అలవర్చుకుంటూ సుస్థిర వ్యవసాయం వైపు అడుగులు వేస్తూ వ్యవసాయ సంక్షోభం నుండి దళిత మహిళా రైతుల విముక్తి కోసం డి.బి.ఆర్.సి. పనిచేస్తుంది.** తెలంగాణ ప్రభుత్వం దళితులకు 3 ఎకరాల భూ పంపిణి చేసిన రైతులను గుర్తించి వారి సమస్యలను గుర్తించి జిల్లా అధికారుల దృష్టికి వారి సమస్యలను తీసుకెళ్ళడం జరిగింది. విత్తనాలు, ఎరువులను పంపిణి చేయించడం జరిగింది. సిద్ధి పేట జిల్లాలో 78 మంది రైతులకు బోర్‌వెల్స్, మోటర్లను పంపిణి చేయడం జరిగింది. మెదక్ జిల్లాలో 8 మల్‌పూర్, బోనాలగోనులో సైతం బోర్‌వెల్స్, మోటార్స్‌ను పంపిణీ చేయించాము. వరంగల్ రూరల్ కామారెడ్డి జిల్లాలో బోర్‌వెల్స్‌ను సప్లై చేయించగలిగాం. 2019 సెప్టెంబర్ 17న కామారెడ్డి జిల్లా కంకల్ లో దళిత రైతులకు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇవ్వడం జరిగింది.





వ్యవసాయాధికారి, ఎమ్.పి.పి. రవీందర్, ఎపి.ఎమ్., మరియు ఎస్సీ కార్పొరేషన్ అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు. సెప్టెంబర్ 22న వరంగల్ రూరల్ జిల్లా గేసనకొండ మండలం మచాపూర్ లో, 25న మెదక్ జిల్లా రామాయం పేట మండలం రాయలపూళ్ళలో, 28న గజ్వేల్ మండలం సింగాటంలో రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. 5 జిల్లాల్లో 693 మంది దళిత మహిళా రైతులకు శిక్షణలో పాల్గొన్నారు. 24 గ్రామాల్లోని 443 మంది రైతులకు వివిధ వ్యవసాయ పథకాలకు, 31 గ్రామాల్లోని 254 మంది రైతులకు ప్రభుత్వం నుండి విత్తనాలను పంపిణీ చేయించింది. డి.బి.ఆర్.సి. కూడా విత్తనాలను పంపిణీ చేయగా వాటిని పండించుకొని వాటిని కుటుంటానికి వినియోగించుకోగా మిగిలినవి మార్కెట్‌లో అమ్ముకుని ఆర్థికంగా లాభాలను అందుకుంటున్నారు. ■

DALIT BAHUJAN RESOURCE CENTRE
D.No. 4-16-25/6, Bandlamudi Complex, 4th line, Bharatpet, Amaravathi Road, GUNTUR-522 002. Ph : 0863 - 2254271 e-mail : apdbrc@gmail.com